క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

సర్పంచ్ మాణిక్యరెడ్డి



దేవునిఎర్రవల్లి గ్రామంలో బోనం ఎత్తుకొని వెళ్తున్న మహిళలు

చేవెళ్ల: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవునిఎర్రవల్లి గ్రామ నాయకులు, సర్పంచ్ మాణిక్యరెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో శుక్రవారం ఈదమ్మ, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠ, బొడ్రాయి ప్రతిష్ఠ నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా గ్రామంలో వేదపండితులు, పూజారులు వేదమంత్రాలతో హోమాలు, యజ్ఞాలు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ప్రతి ఇంటినుంచి బోనం ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి



మాట్లాడుతున్న రామస్వామి

మొయినాబాద్: ఈ నెల 26న పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి అన్నారు. శుక్రవారం మొయినాబాద్‌లో సీపీఐ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ 99వ వార్షికోత్సవ వేడుకలను ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, మండల కార్యదర్శి మల్లారి సత్తిరెడ్డి, మండల మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు మంజుల, ప్రజా సంఘాల నాయకుడు చారి, టి యాదగిరి, మల్లారెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు సిద్ధం



ముస్తాబైన చేవెళ్లలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం

చేవెళ్ల: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. చేవెళ్ల మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారా దర్శనంకోసం ఆలయాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలకంరించారు. ప్రత్యేకంగా భక్తులకోసం క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు, ఆలయ పూజారులు శ్రీకాంత్, శ్రీపాదులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉదయం 4 గంటలకు స్వామి వారికి అభిషేకం ఉంటుందని 5 గంటలనుంచి ఉత్తరద్వారా దర్శనం ఉంటుందని చెప్పారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు.

చందిప్పలో పనులు నిలిపివేత

జిల్లా అడిషనల్ కలెక్టర్ స్టేటస్ కో ఉత్తర్వులు జారీ

శంకర్‌పల్లి: మండలంలోని చందిప్ప గ్రామంలో సర్వే నెంబర్ 124లోని భూమిపై జిల్లా అడిషనల్ కలెక్టర్ స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసీల్దార్ సురేందర్ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ఆదేశాను సారం శుక్రవారం చందిప్పలో సుమారు 7నుంచి 30 ఎకరాల్లో జరుగుతున్న పనులను వారు నిలిపివేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా ఇక్కడ అనుమతులు లేకుండా ఎటువంటి పనులు చేపట్టినా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంతో ఈ విషయంపై గ్రామస్తులు మూకుమ్మడిగా ప్రజావాణితో పాటు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈ భూమిపై స్టేటస్ కో విధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుంచి ప్రారంభమై 28వరకు కొనసాగుతాయని సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఈఓ స్నేహలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఆలయంలో సకల సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. వేడుకలకు ప్రతి ఏడాది పరిసర గ్రామాలతోపాటు షాద్‌నగర్, శంషాబాద్, ఆమనగల్లు, జడ్చర్ల, మహబూబ్‌నగర్ పట్టణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

చక చకా.. పనులు

తీరనున్న వాహనదారుల కష్టాలు | **రూ.95కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం** | **సాకారం కానున్న ప్రజల కల**

షాద్‌నగర్: రైళ్ల రాకపోకలతో ప్రయాణీకులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. మాటిమాటికి గేటు వేస్తుండడంతో వాహనాలు తరుచూ గేటు వద్ద ఆగిపోతున్నాయి. ఫలితంగా వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల త్వరలో సాకారం కానుంది. షాద్‌నగర్ పట్టణంలోని చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చక చకా సాగనుంది.

తొలగనున్న ఇబ్బందులు..

షాద్‌నగర్ పట్టణంలోని చటాన్‌పల్లి, కేశంపేట రోడ్డులో రైల్వే గేట్లు ఉన్నాయి. ప్రతి రోజు సుమారు ఇరవైకి పైగా ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. చటాన్‌పల్లి రైల్వే గేటు మీదుగా బైపాస్ నుంచి, చటాన్‌పల్లి, దర్గా, బివిరావునగర్, బుచ్చిగూడ, కొండన్నగూడ, వెల్జర్ల, సంగెం, కొత్తపేటకు చెందిన వేలాదిమంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అదేవిధంగా వాహనదారులు జాతీయ రహదారి బైపాస్ నుంచి షాద్‌నగర్, వికారాబాద్, పరిగి వెళ్లాలన్నా చటాన్‌పల్లి రైల్వే గేటును దాటాల్సిందే. దీంతో అనునిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలతో ఈ రహదారి ఎంతో రద్దీగా ఉంటుంది. తరుచుగా గేటు వేస్తుండడంతో వందల సంఖ్యలో వాహనాలు రైల్వేగేటు వద్ద ఆగిపోతున్నాయి. ఈ క్రమంలో అత్యవసర పరిస్థితుల్లో గేట్లనుదాటి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రైలు వెళ్లిన తరువాత గేటు తీసిన కూడా వాహనాలు అన్నీ ఒకే సారి ముందుకు కదులుతుండడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చొరవ తీసుకొని తన హయాంలో పలుమార్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ఆర్ అండ్‌బీ అధికారులను కలిసి నిధులు మంజూరు చేయించారు.

రూ.95 కోట్లు మంజూరు

చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దీనికోసం మొత్తం వ్యయం రూ.95కోట్లు కాగా ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.61.31కోట్లు భరిస్తుంది. ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో నిర్మించబోయే ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పాటుగా పరిపాలన అనుమతులు జారీ చేసింది. త్వరలో నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగనుంది. ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటుగా చటాన్‌పల్లి, బైపాస్ వెళ్లేందుకు అండర్‌పాస్ నిర్మించనున్నారు.



కొనసాగుతున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు

ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు



చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం. తరుచుగా గేటు వేస్తుండడంతో ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం. ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

– వెంకటేష్, రాంనగర్ కాలనీ, షాద్‌నగర్

త్వరగా పూర్తి చేయాలి



పలుమార్లు రైల్వే గేటు వేస్తుండడంతో బైపాస్ మీదుగా గ్రామాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. బ్రిడ్జి నిర్మాణ పనులను అధికారులు ప్రారంభించారు. త్వరగా పూర్తి చేసి వాహనదారులకు అందుబాటులోకి తేవాలి.

– శివకుమార్, షాద్‌నగర్

రాజీ మార్గంతో సత్వరపరిష్కారం

రిటైర్డు జడ్జి సాంబశివరావు

చేవెళ్ల: పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించుకునేందుకు రాజీ మార్గంతోనే సాధ్యమని రిటైర్డు జడ్జి సాంబశివరావు పేర్కొన్నారు. చేవెళ్ల కోర్టు ఆవరణలో శుక్రవారం ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో ప్రత్యేక రిటైర్డు జడ్జి సాంబశివరావు, బార్‌అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లను ప్రత్యేకంగా నిర్వహిస్తోందని చెప్పారు. లోక్ అదాలత్‌లో వాయిదాలు పెండింగ్‌లు లేకుండా నేరుగా రాజీ పడి అంగీకారం తెలిపితే వాటిని వెంటనే కొట్టివేయనున్నట్లు చెప్పారు. చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం తాగి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన కేసులను పెండింగ్‌లో లేకుండా పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ లోక్ అదాలత్ శుక్రవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రతి రోజు కొనసాగుతుందన్నారు. దీనికి హాజరయ్యే వారు డ్రైవింగ్ లైసెన్స్ ఒరిజినల్, ఆధార్‌కార్డులను వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ లోక్‌అదాలత్‌ను కేసులు ఉన్న వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సీఐలు లక్ష్మారెడ్డి, సైదులు, ఎస్ఐ విఠల్‌రెడ్డి, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ లోక్ అదాలత్‌లో రిటైర్డు జడ్జి సాంబశివరావు

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

షాబాద్: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన షాబాద్ మండల పరిధిలోని ఊబ్బగుంట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊబ్బగుంట గ్రామానికి చెందిన రైతు చిక్కమర్రి రాజు తన వ్యవసాయ పొలం వద్ద పాడి గేదెను మేత మేపడానికి తీసుకెళ్లాడు. అక్కడ మేత మేస్తూ ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందింది. పాడి గేదె విలువ సుమారు రూ.80వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు రాజు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నాడు.



మృతి చెందిన పాడి గేదెను చూపిస్తున్న రైతు రాజు

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

మొయినాబాద్‌రూరల్: పచ్చని తోరణాలు, పూల పందిరి, మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచరణాల మధ్య వేంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కనకమామిడి గుట్టపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో కల్యాణాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎదురుకొళ్ల కార్యక్రమం నిర్వహించి స్వామి వారు అమ్మవార్ల తరఫున ఒకరికొకరు అక్షింతలు చల్లుకున్నారు. స్వామి వారు అమ్మవార్లను పెళ్లి పందిరిలోకి వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకు వచ్చారు. దాదాపు రెండు గంటలు ఈ కళ్యాణ మహోత్సవం సాగింది. ఆలయ ప్రాంగణం శ్రీనివాస.. శ్రీవెంకటేశ నమో నారాయణ..గోవిందా..గోవిందా నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగింది. ఇక్కడికి విచ్చేసిన భక్తులందరికి స్వామి వారి దర్శనం అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.



కల్యాణ మహోత్సవంలో కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి

వివాహానికి పుస్తె, మెట్టెల అందజేత

షాద్‌నగర్: కంసాన్‌పల్లికి చెందిన గూడెపు అంజయ్య కూతురు జ్యోతి వివాహానికి మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్, సర్పంచ్ పద్మ దంపతులు శుక్రవారం పుస్తె, మెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అన్న నినాదంతో తాము ముందుకు వెలుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

కేజీబీవీ హాస్టల్ రోడ్డుకు మరమ్మతు చేయండి

కొత్తూరు: మండలకేంద్రం నుంచి కేజీబీవీ హాస్టల్‌కు వెళ్లే రోడ్డుకు మరమ్మతు పనులు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజుచారి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి, రాత్రిళ్లు భయంకరంగా ఉంటుందన్నారు. ఇప్పటికైన సంబంధితశాఖ అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతు పనులు చేయడంతో పాటు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

క్రీడా కారులకు కిట్ల పంపిణీ

పాల్గొన్న ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: గ్రామీణ క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన వాలీబాల్, క్రికెట్ కిట్లను స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎంపీపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువకులు, విద్యార్థులు చదువుతో పాటు, క్రీడారంగంలో రాణించాలని సూచించారు. ప్రభుత్వం అందజేసిన క్రీడా కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ తులసీరాంనాయక్, వార్డు సభ్యులు నీలా, తులసీరాం, రాందాస్, హీరాసింగ్, రాము, రవి, రాందాస్‌నాయక్, అమ్రునాయక్, ప్రవీణ్, గోపి, చిన్న, సాయి, బాబులాల్,సుమన్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



షాబాద్: హైతాబాద్‌లో అయ్యప్ప స్వాములకు అన్నదానం



పడి వెలిగిస్తున్న గురుస్వామి

మొయినాబాద్‌రూరల్: ముర్తుజాగూడ గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. ఆరుగురు అయ్యప్ప స్వాములు ఇరుముళ్ల పూజను అవ్వారం విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ మహాపడి పూజను రాంచందర్ గురుస్వామి నిర్వహించారు. అనంతరం పడి మెట్లపై కర్పూర హారతి వెలిగించారు. క్షేమష్మితరెడ్డి, రోహాస్‌రెడ్డిలు అన్నదానం ఏర్పాటు చేశారు. శబరిమలైకు సంతోష్‌కుమార్ యాదవ్, శివ, అభి, బాలు, ప్రశాంత్, నర్సింహ్మ బయలుదేరి వెళ్లారు.

షాబాద్‌లో..

షాబాద్: హైతాబాద్ గ్రామంలో దాతలు భువనేశ్వర్, కావలి రమేశ్, చర్ల కుమార్‌లు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ పూజలో బీఆర్ఎస్ నాయకుడు గంగిడి భూపాల్‌రెడ్డి, గురుస్వాములు గోపాల్‌రెడ్డి, సురేశ్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించండి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: మంచినీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం గ్రామ శివారులోని మిషన్ భగీరథ నీటి శుద్ధి ప్లాంట్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ వద్ద నీటిని శుద్ధి చేసే తీరును ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంతో పాటు గ్రామాలకు మంచినీటి సరఫరా విషయంలో సమస్యలు రాకుండా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నల్లా కనెక్షన్‌లు లేని వారికి వెంటనే ఇచ్చి నీటిని సరఫరా చేయాలన్నారు. ఏ చిన్న సమస్య ఏర్పడినా వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకరావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నీటిశుద్ధి ప్లాంట్‌ను పరిశీలిస్తున్న వీర్లపల్లి శంకర్

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు

ఎమ్మెల్యేకు బీసీ సంఘం నేతల వినతి

షాద్‌నగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శుక్రవారం బీసీ సంఘం నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల అభివృద్ధికి ప్రభుత్వం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు జీనిగుంట రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు కోనదేవయ్య, మండల అధ్యక్షుడు మేడిగ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, దేవేందర్, తుమ్మల నర్సింలు, క్యాసెట్ శ్రీనివాస్, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

కనుల పండువగా నవగ్రహ పునఃప్రతిష్ఠ



నవగ్రహ పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్ దండు అర్చన సుధాకర్‌రెడ్డి దంపతులు

సర్పంచ్ దండు అర్చన సుధాకర్‌రెడ్డి

షాబాద్: బొబ్బిలిగామ గ్రామంలో నవగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం హనుమాన్ దేవాయంలో కనుల పండువగా నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్ఛరణలమధ్య అంగరంగవైభవంగా నిర్వహించారు. బొబ్బిలిగామ సర్పంచ్ దండు అర్చన సుధాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని కొలవాని, భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాండు, యాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్

షాబాద్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ పీఎస్ఆర్ క్రికెట్ గ్రౌండ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ క్రీడలతో మానసీకోల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం సాధించొచ్చన్నారు. కృషి పట్టుదల, క్రమశిక్షణ ఉంటేనే విజయాలు వరిస్తాయన్నారు. ఓటమి గెలుపునకు నాందికావాలన్నారు. శారీరక ఉల్లాసానికి క్రీడాలు ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, జోగు వెంకటయ్య, పామెన నర్సింములు, రవీందర్‌నాయక్, ఖాజామీయాపటేల్, జాకీర్‌షారీఫ్, యాదయ్య, కిష్ణ, సుభాష్‌రెడ్డి, బండ మహేందర్‌గౌడ్, సమ్మి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.



పీఎస్ఆర్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభిస్తున్న భీంభరత్

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీం

షాద్‌నగర్: కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని టోల్ ప్లాజా మేనేజర్ ఇబ్రహీం అన్నారు. శుక్రవారం దూసకల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో రాయికల్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్స్, స్కూల్ బ్యాగులు, షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఐ-సడక్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జగదీశ్, రతిరాం, శౌర్య, రాంబాబు, పాఠశాల హెచ్ఎం కరుణ శ్రీ, ఉపాధ్యాయులు రేవతి, జ్యోతి, సర్పరాజ్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు అందజేసిన ఇబ్రహీం

ఘనంగా గణిత దినోత్సవం

షాద్‌నగర్‌రూరల్: వెల్జర్ల జెడ్పీహెచ్ఎస్‌లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు పాండురంగయ్య, రమేశ్ గణిత మేళా, ముగ్గుల పోటీలు, క్విజ్, ఉపన్యాసం పోటీలను నిర్వహించారు.

గురుకుల పాఠశాలలో..

కమ్మదనం గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ విద్యుల్లత గణిత నమూనాలపై ప్రదర్శన నిర్వహించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు.

దీపికా ఉన్నత పాఠశాలలో..

ప్రిన్సిపాల్ రమణారెడ్డి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. మోహన్, వెంకటయ్య, లత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలికట్టలో..

ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి నివాళ్లు అర్పించారు. అరుణ, శ్రీదేవి, గీతమ్మ, బుగ్గమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల: గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ అందరికి ఆదర్శప్రాయుడని పలు పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలో శుక్రవారం కేజీబీవీ, సిల్వర్‌డేల్ తదితర పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ గురించి వివరించారు. గణిత శాస్త్రతం విశిష్ఠతను తెలిపారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని వారు తెలిపారు. అందుకే ఆయన పుట్టిన రోజునే గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ అధికారి శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు బాలమణి, శ్వేత, మంజుల, వసుధ, ప్రవీణ, స్వరూప, సబిత, సిల్వర్‌డేల్ పాఠశాల చైర్మన్ మోనాచారి, తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు